తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
24 అక్టోబర్ 2024
పేజీలు : 08



# ధాన్యం సేకరణకు జాగ్రత్తలు వహించాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 23(జనంసాక్షి)** : ఖరీఫ్ 2024-25 వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం 2024 -25 ధాన్యం కొనుగోళ్ల పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మద్దత్తు ధర క్వింటాల్ గ్రేడ్ -ఏ రకానికి రూ 2320 /- సాదారణ రకానికి రూ.2300 /- మరియు సన్న రకానికి అదనంగా రూ 500 /- చెల్లించడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల యందు సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం వేరు వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రం లో సన్న దాన్యం నింపు గోనె సంచులకు ఎర్ర దారం తో కుట్టి వేయాలని, ఎస్ అనే అక్షరం ముద్రించాలని, దొడ్డు దాన్యం నింపు గొనె సంచులకు ఆకుపచ్చ దారం తో కుట్టి వేయాలని, సన్న దాన్యం దొడ్డు దాన్యం వేర్వేరు లారీలలో నింపి రైస్ మిల్లులకు రవాణా చేయాలని తెలిపారు. జిల్లా లో మొత్తం 178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో 162 సన్నరకం ధన్యం కొనుగోలు కేంద్రాలు, మిగతావి దొడ్డు రకం ధన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రెండు ఒకే కేంద్రం లో కొనుగోలు చేయడం కుదరదని అన్నారు. వరి ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద త్రాగునీరు, టెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. వరి సేకరణ కేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, పౌరసరఫరాల అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి వరి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో తేమ మిషన్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, అదేవిధంగా గోనె సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండ వరి దాన్యం సేకరణ జరగాలని అన్నారు. ఈ సందర్బంగా వరి కొనుగోలు కేంద్రాల లో సన్న రకం, దొడ్డు రకం ఏ విదంగా గుర్తించాలనే విధానం అవగాహన కల్పించారు. అలాగే కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వ నిర్దేశించిన ఎఫ్ఎక్యూ ప్రమాణాలను అనుసరించి కొనుగోలు చేయాలని రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని సూచించారు. మిగతా 2లో..

# రక్తదానం ప్రాణదానంతో సమానం

- ప్రతి ఒక్కరూ సమాజసేవలో భాగస్వాములు కావాలి
- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ
- ఘనంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి జన్మదిన వేడుకలు
- శ్రీ కన్వెన్షన్ హాల్లో మేఘా రక్తదాన శిబిరం

**వరంగల్ బ్యూరో అక్టోబర్ 23 (జనం సాక్షి)** : సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలుగా మెలగాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని హంటర్ రోడ్ శ్రీ కన్వెన్షన్ హాల్లో బుధవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేలాది మందితో మహా మేఘ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ విచ్చేసి శాంతి పావురాలు ఎగరవేసి కేక్ కట్ చేసి తదనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగినది. రక్తదాన శిబిరం మా జన్మదినం నాడే కాకుండా అనునిత్యం నిర్వర్తించాలని మిగతా 2లో..

# బాలికలు క్రీడల్లో ప్రతిభను చాటాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 23 (జనం సాక్షి)** : బాలికలు వివిధ క్రీడాంశాల్లో అత్యుత్తమ ప్రతిభను చాటాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలల అండర్ -17 బాలికల క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా మహాత్మా జ్యోతిబా ఫూలే, సావిత్రిభాయి ఫూలేల చిత్రపటాలకి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. క్రీడా పోటీల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ క్రీడాజ్యోతిని వెలిగించి జిల్లాస్థాయి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహాత్మా జ్యోతిబా ఫూలే గురుకుల పాఠశాలలకు చెందిన క్రీడాకారిణులు మార్చ్ పాస్ట్ మిగతా 2లో..



# శాంతి భద్రతల పరిరక్షణ కోసమే పోలీసుల నైట్ బైక్ పెట్రోలింగ్

- డీఎస్పీ రామానుజం



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి)** : సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ లో భాగంగా పోలీసుల నైట్ బైక్ పెట్రోలింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కాగజ్ నగర్ డివిజనల్ పోలీస్ అధికారి రామానుజం పేర్కొన్నారు. మంగళవారం రాత్రి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని పలు వీధుల్లో పోలీసులు ఆధ్వర్యంలో నైట్ బైక్ పెట్రోలింగ్ కార్యక్రమం నిర్వహించారు. బైక్ పెట్రోలింగ్ ద్వారా పట్టణంలో ప్రతి గల్లీలో, ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్య, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి తెలుస్తుందని పేర్కొన్నారు. జిల్లా పోలీసు అధికారి డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ బైక్ పెట్రోలింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. పట్టణంలో గల వాణిజ్య సముదాయాలు, హొటల్లు, సినిమా థియేటర్లు ఇతరత్రా షాపులవారు ప్రభుత్వం నిర్దేశించిన సమయం వరకే వ్యాపార కార్య క్రమాలు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ పట్టణ పోలీస్ అధికారి శంకరయ్య, కాగజ్ నగర్ రూరల్ సర్కిల్ పోలీసు అధికారి శ్రీనివాసరావు, ఎస్ఐ సుధాకర్, డీకొండ రమేష్ తో పాటు 30 మంది పోలీసులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల దీక్ష వాయిదా

- కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన చైర్‌పర్సన్



**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 23 (జనంసాక్షి)** : తెలంగాణ మున్సిపల్ కాంటాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రేపు మంచిర్యాల మున్సిపాలిటీ లో జరగబోయే నిరాహార దీక్షలో భాగంలో నేడు మంచిర్యాల మున్సిపాలిటీ చైర్ పర్సన్ , తెలంగాణ మున్సిపల్ కాంటాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు దేవి సత్యం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులను చర్చలకు పిలిపించారు. మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ముసలి కార్మికులు తమ సమస్యలను కమిషన్ చైర్మెన్ ముందుంచారు. మున్సిపల్ కార్మికులందరికీ మున్సిపల్ ఆఫీస్ నందు హాజరు తీసుకోవాలని తెలిపారు. అలాగే మున్సిపాలిటీకి సంబంధం లేకుండా సాయి కిరణ్ అనే వ్యక్తిని కమిషనర్ కార్ డ్రైవర్ నియమించుకొని ఈరోజు మున్సిపాలిటీ ఆఫీసులో ఉద్యోగం పెట్టినందున అతని ఉద్యోగాన్ని వెంటనే తొలగించాలని కోరారు. మున్సిపల్ కార్మికుల పిఎఫ్ సంబంధించిన తప్పులను వెంటనే సవరించాలని కోరడం పేర్కొన్నారు. కార్మికులు తెలిపిన డిమాండ్స్ అన్నిటికీ మున్సిపల్ చైర్ పర్సన్ సానుకూలంగా స్పందించి కచ్చితంగా డిమాండ్స్ అన్నింటిని నెరవేరుస్తారని కార్మికులందరి సమక్షంలో హామీ ఇవ్వడంతో రేపు జరగబోయే నిరాహార దీక్ష తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని మున్సిపల్ కార్మికుల సంఘం గౌరవాధ్యక్షుడు దేవి సత్యం తెలిపారు . కార్మికుల డిమాండ్స్ నెరవేరుస్తానని చెప్పిన మున్సిపల్ చైర్మన్ కి కార్మికులు ధన్యవాదాలు తెలిపారు.

# బాలికలు క్రీడల్లో ప్రతిభను చాటాలి

నిర్వహించారు.క్రీడాకారిణులతో క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 18 పాఠశాలలకు చెందిన 600కు పైగా మంది విద్యార్థినులు పాల్గొనడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. కమలాపూర్ పాఠశాలలో మూడు రోజుల పాటు జిల్లా స్థాయి క్రీడా పోటీలు పెద్ద ఎత్తున నిర్వహిస్తుండడం అభినందనీయమని తెలిపారు. వివిధ క్రీడాంశాలలో బాలికలు ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. క్రీడల్లో బాలికలు క్రీడా స్ఫూర్తిని చాటాలని పేర్కొన్నారు. గత నెలలో ఇదే పాఠశాలలో హాస్టల్ నిద్ర చేసినప్పుడు విద్యార్థినులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం తాను గమనించానని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుతెచ్చుకున్న నిఖత్ జరీన్, దీప్తి జీవంజీలను బాలికలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ కు చెందిన దీప్తి జీవంజి పారా ఒలింపిక్స్ పోటీలో పతకం సాధించి దేశానికి కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చారని అన్నారు. బాక్సింగ్ లో నిఖత్ జరీన్, అథ్లెటిక్స్లో దీప్తి జీవంజీ లను బాలికలు ఆదర్శంగా తీసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను చాటి దేశానికి కీర్తి ప్రతిష్టలను తీసుకురావాలన్నారు. నిఖత్ జరీన్ కు ప్రభుత్వం డీఎస్పీ ఉద్యోగం కల్పించిందన్నారు. ఎక్కువమంది బాలికలను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా ప్రభుత్వం ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. స్పోర్ట్స్ కోటాలో విద్యలో అవకాశాలు పొందాలని, అదేవిధంగా ఉద్యోగాలు సాధించాలని అన్నారు. బాలికలు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు అలవడతాయని, క్రమశిక్షణ కలిగి ఉంటారన్నారు. క్రీడల్లో సాధించిన ప్రతిభ జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో విద్యార్థినులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలోనూ అత్యుత్తమంగా రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీడా పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారిణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని అన్నారు.

## పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వ అండ



**నెరడి గొండ, అక్టోబర్ 23 (జనంసాక్షి) :** అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న తేజపూర్ గ్రామానికి చెందిన ఏలేటి మనోజ్ రేడ్డికి వైద్య సహాయం చేయవలసిందిగా అడిగిన వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ పథకం కింద రెండు లక్షల యాభై వేలు రూపాయలు మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ అందజేశారు. కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ పేదలకు వైద్య సహాయం కోసం పది లక్షల రూపాయల వరకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య ఖర్చులకు అందించి బాధితులకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## భైంసా ఏఎంసీ చైర్మన్‌గా ఆనంద్ రావ్ పటేల్



**భైంసా అక్టోబర్ 23 (జనంసాక్షి) :** భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మాంజ్రి గ్రామానికి చెందిన సిందే ఆనంద్ రావు పటేల్,వైస్ చైర్మన్ గా ఫరూఖ్ హైమాద్ నీ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆనంద్ రావ్ పటేల్ పార్టీనీ అంటిపెట్టుకొని ఉండి,ఎన్నో ఏళ్ళు గా పార్టీకి చేసిన సేవా కార్యక్రమాలను అధిష్టానం గుర్తించి,పదవినీ అందించిందని పలువురు కార్యకర్తలు వాపోతున్నారు.ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా ఆనంద్ రావుకి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

## గిరిజన ఆశ్రమ పాఠశాల వర్కర్ల వేతనాలు చెల్లించాలి

- ఆదివాసీ విద్యార్థి సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దబ్బగట్ల శ్రీకాంత్



**ఏటూరునాగారం, అక్టోబర్ 23(జనంసాక్షి) :** నాలుగు సంవత్సరాలుగా ఆశ్రమ పాఠశాలలలో ఎలాంటి వేతనాలు లేకుండా పని చేస్తూ దుర్భర జీవితం గడుపుతున్న వర్కర్లకు వెంటనే వేతనాలు చెల్లించి ఆదుకోవాలని ఐటిడిఏ డిడి ఆఫీస్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ విద్యార్థి సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దబ్బ గట్ల శ్రీకాంత్ వర్కర్ల డిమాండ్‌కు మద్దతు తెలుపుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలలో 500 నుండి 1000 రూపాయల నెల వేతనంతో గత సంవత్సరాల తరబడి హాస్టల్ లలో చాలీచాలని వేతనంతో వర్కర్లుగా పనిచేసి ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలితంగా వారిని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ గుర్తించి ఆన్ లైన్ లో ఎక్కించి కనీస వేతనం మంజూరు చేసి నెలనెలా బడ్జెట్లో కేటాయించి జీతాలు చేయడం జరిగిందని, ఈ క్రమంలో హాస్టల్ లలో పనిచేస్తున్న ములుగు, భూపాలపల్లి జిల్లాలకు చెందిన 13 మంది వర్కర్లు హాస్టల్ విధులలో ఉండగానే అనారోగ్య కారణాలతో మరణించారని, వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను గత అధికారుల ఆదేశాలతో మానవత దృక్పథంతో వర్కర్లుగా పనిలోకి తీసుకోవడం జరిగిందని కానీ వారికి గత నాలుగు సంవత్సరా లుగా ఎలాంటి వేతనాలు చెల్లించకుండా అధికారులు మరియు డి.డి ముప్పు తిప్పలు పెడుతూ వారిని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు వర్కర్లకు జీతాలు ఇప్పించి బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆదివాసీ విద్యార్థి సంఘం, ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో వారికి అండగా నిలబడి పోరాట కార్యచరణ చేసి, వారికి న్యాయం జరిగే వరకూ ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన వర్కర్ల యూనియన్ నేత బడే సులోచన, సూర్యతేజ, విజయ్, రాణి, రాజు, సాంబయ్య, ప్రసాద్, సారమ్మ, పులిసే సులోచన, దిలీప్ పాల్గొన్నారు.

## బయ్యారం పీఎస్‌లో ఓపెన్ హౌస్



**బయ్యారం, అక్టోబర్23 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారం పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బుధవారం బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. గార్ల బయ్యారం సీఐ రవికుమార్ పర్యవేక్షణలో బయ్యారం ఎస్సై తిరుపతి,గార్ల ఎస్సై జీనత్ కుమార్ ఆధ్వర్యంలో బయ్యారం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థిని,విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో నిర్వహించే విధులు,శాంతి భద్రతల పట్ల అవగాహన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బయ్యారం పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్తాబవుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ కంఠమహేశ్వర స్వామి దేవాలయం



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 23 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామంలో నవంబర్ 3 వ తేదీ నుండి 6వ తేదీ వరకు గౌడ సంఘం ఆధ్వర్యంలో జరుగు ఉత్సవాలలో భాగంగా శ్రీ రేణుక ఎల్లమ్మ, కంఠ మహేశ్వర స్వామి దేవాలయం ఘనంగా ముస్తాబవుతుంది. గౌడసంఘం ఆధ్వర్యంలో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు బొంగోని యాదగిరి,గౌడఐక్యసాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఐలోని సుధాకర్ మాట్లాడుతూ నవంబర్ 3న ఆదివారం రోజున గ్రామ దేవ తలకు కొబ్బరికాయలు కొట్టుట, 10 గంటలకు జల బిందెలు, సాయంత్రం 6 గంటలకు పోచమ్మ బోనాలు నిర్వహించడం జరుగుతుందని, 4వ తేదీ సోమవారం రోజున ఉదయం 6 గంటలకు పాలఅభిషేకం, మధ్యా హ్నం 3 గంటలకు శ్రీ కంఠ మహేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం నిర్వహించడం జరుగుతుందని, 5 వ తేదీ మంగళవారం రోజున ఉదయం 7 గంటలకు పుట్ట బంగారం తీయుట,10గంటలకు7 ఇండ్లు జోగుఎత్తుట మునిరాజు ఎల్లమ్మ కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని,6 వ తేదీ బుధవారం రోజున 11 గంటలకు వచ్చిన బంధువులకు విందు భోజన కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ గౌడ సంఘం అధ్యక్షుడు బొంగోని యాదగిరి గౌడ్, ఉపాధ్యక్షుడు దేశిని రమేష్ గౌడ్, డైరెక్టర్లు పొన్నం సతీష్, ఉమ్మగోని రాజు,ఐలోని రాజు,దుబ్బాక నాగరాజు, బూరుగు ప్రసాద్,కోరుకొప్పు ల మహేందర్, మూషిని రాజయ్య, గౌరవ సభ్యులు ఐలోని మల్లేశం గౌడ్, ఐలోని సుధాకర్ గౌడ్, మార్క శ్రీనివాస్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్,ఐలోని కిరణ్ గౌడ్, ఉమ్మగోని యాకయ్య గౌడ్, బూరుగు మల్లయ్య గౌడ్, సభ్యులు పొన్నం రఘు,ఉమ్మగోని లింగయ్య, ఐలోని రవి( ఆర్ట్ ), మూషిని స్వామి, బొంగోని స్వామి, సట్ల అశోక్, దేశిని సతీష్, పాలకుర్తి నాగరాజు,మార్క రాజ య్య, బూరుగు శ్రీనివాస్, పొన్నం రాజు తదితరులు పాల్గొన్నారు.



## జోనల్ స్థాయి అండర్ ఎస్జిఎఫ్ అండర్ 19 కబడ్డీ ఎంపిక పోటీలు

**బెల్లంపల్లి, అక్టోబర్ 23, (జనంసాక్షి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జోనల్ స్థాయి అండర్ ఎస్జిఎఫ్ అండర్ 19 కబడ్డీ ఎంపిక పోటీలు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కాసిపేట్ లో నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలకు సుమారు బాలబాలికను 100 పైచిలుకు విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా జోనల్ ఆఫీసర్ హెచ్ అరుణ కుమారి మాట్లాడుతూ ఆటలోనేది సమాజంలో క్రమశిక్షణకు నిదర్శనం అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. స్థానిక ప్రిన్సిపాల్ ఊటూరి సంతోష్ మాట్లాడుతూ క్రీడాకారులకు నాయకత్వ లక్షణాలు అవలంబించాలంటే క్రీడలు తప్పనిసరి వారి జీవితంలో భాగమై ఉండాలని అన్నారు. బెల్లంపల్లి రూరల్ సీఐ అబ్జలుద్దీన్మాట్లాడుతూ విద్యార్థులకు నేటి సమాజంలో క్రీడలు చాలా అవసరమని క్రీడల వల్ల చెడు అలవాట్లకు దూరం అవుతారని క్రీడాకారులకు సూచించారు. హెచ్ఎఫ్ అండర్ 19 సెక్రెటరీ బి బాబురావు మాట్లాడుతూ ఇక్కడ సెలెక్ట్ కాబడిన విద్యార్థులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల నుంచి వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణకు జాగ్రత్తలు వహించాలి

కొనుగోలు కేంద్రాలలో ఏమైనా అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు విషయంలో మరియు మిల్లులకు ధాన్యం తరలించే అంతవరకు ఏమైనా సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ వానాకాలం ధాన్యం కొనుగోలు లో ఏవైనా సమస్యలు తలెత్తిన రైతులు లేదా ఇతరులు ఈ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన, 24 గంటలు పని చేసే ఫోన్ నెంబర్ 9347416178 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో సైతం ధాన్యం సేకరణ,కొనుగోలు కు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1967 లేదా 180042500333 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, జిల్లా కోపరేటీవ్ అధికారి సర్దార్ సింగ్, డిసిఎస్ఓ షా ఫైజుల్ హుస్సేనీ, డిఎంసిఎస్ రాం పతి, ఎఫ్ సి ఐ డివిజనల్ మేనేజర్ ప్రకార్ వర్మ జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, ఎం వి ఐ కిషోర్ బాబు, ఎల్డి ఎం జయ ప్రకాష్, తహసీల్దార్లు, ఐకెపి జిసిసి లీగల్ మెట్రాలజీ కార్మిక శాఖ రవాణా శాఖ రైస్ మిల్లర్లు ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు వివిధ సెంటర్ ఇన్చార్జిలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

కార్యకర్తలకు మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని మంత్రి తెలిపారు.ఇది సామాజిక బాధ్యతగా అందరు భావించాలని కోరారు.వేలాదిమందిగా వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని మంత్రి సురేఖ అన్నారు.ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్న గోపాల నవీన్ రాజ్, అయూబ్, సాగర్ల శ్రీనివాస్, తోట వేణు, మీసాల ప్రకాష్, గడ్డమీది రాజేష్ మొదలైన వారందరికీ మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ జిల్లాలతో పాటు ఇతర జిల్లాలకు చెందిన రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు సిబ్బంది, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు వివిధ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భువన్ అప్ ద్వారా అసెస్మెంట్‌ల నమోదులో వేగం పెంచండి

● బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే



**వరంగల్ ఎంజీఎం అక్టోబర్ 23 (జనంసాక్షి):** భువన్ అప్ ద్వారా అసెస్మెంట్ ల నమోదులో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ బుధవారం డిప్యూటీ కమిషనర్ లతో భువన్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల నమోదు పరిశీలనపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా భువన్ ఆప్ ద్వారా అసెస్మెంట్ ల నమోదు తీరు ను ఆన్లైన్ ద్వారా పరిశీలించిన కమిషనర్ అనంతరం మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ)ప్రతిరోజు 150 దరఖాస్తులు భువన్ ఆప్ ద్వారా నమోదు చేసేలా చూడాలని, ప్రస్తుతం సుమారు 40 వేల దరఖాస్తులు నమోదు లక్ష్యం గా ఉన్నాయని నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా డిప్యూటీ కమిషనర్లు నిత్యం పర్యవేక్షించి వేగం గా చర్యలు చేపట్టాలని కమిషనర్ అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని, టిపిఎస్ లు, వార్డు ఆఫీసర్లు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిశీలన పూర్తి చేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, ఐటీ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఓరుగల్లు పరపతి సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**రాయపర్తి, అక్టోబర్ 23(జనంసాక్షి):** మండలంలోని మహబూబ్ నగర్ గ్రామానికి చెందిన గూడ చిరంజీవి ఇటీవల మరణించగా ఆయన దశదినకర్మ కార్యక్రమంలో ఓరుగల్లు పరపతి సంఘం సభ్యులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గూడా చిరంజీవి డ్రైవర్ వృత్తి నిర్వహిస్తూ ఓరుగల్లు పరపతి సంఘం సభ్యుడిగా ఉండి మరణించడంతో ఆయన కుటుంబానికి అండగా నిలువాలని డ్రైవర్స్ ఓరుగల్లు పరపతి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో 41 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోడెపాక సందీప్,ప్రధాన కార్యదర్శి దురి శెట్టి ఐలయ్య,కోశాధికారి గుండాల దిలీప్,సభ్యులు గడ్డం రవి,బాధావత్ విజయ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

**రాయపర్తి, అక్టోబర్ 23(జనంసాక్షి):** మండలంలోని పెర్కవేడు గ్రామంలో ఊగ వెంకటమ్మ,కొండాపురం గ్రామంలో కూరపాటి ప్రభాకర్ ఇటీవల పలు అనారోగ్య కారణాలతో మృతి చెందగా ఆ నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే ఆయన ఆ రెండు కుటుంబాలకు 50 కిలోల బియ్యం వంటనూనె ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ కార్యకర్త వల్లాల సుధాకర్ ద్వారా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెర్కవేడు కొండాపూర్ గ్రామాలకు చెందిన కొండ యాకయ్య, నాగరాజు, రాధారపు రాజు,కూరపాటి ప్రభాకర్, ఎండి ఖదీర్, సదానందం, రామ్మూర్తి, ఐలయ్య, మహేందర్ ఇరు గ్రామాలకు చెందిన పెద్దమనుషులు యువజన నాయకులు పాల్గొన్నారు.



## నల్లగుంట గ్రామ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

● ములుగు సిఐ శంకర్



**ములుగు, వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 23 (జనం సాక్షి):** వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామం లో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తా అని ములుగు సిఐ శంకర్ అన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎస్పీ శభరిష్ ఆదేశాల మేరకు బుధవారం నల్లగుంట గ్రామంలో వెంకటాపూర్ ఎస్ఐ జక్కుల సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ గ్రామ సభకు ముఖ్య అతిథులుగా ములుగు సిఐ శంకర్ హాజరు కాగా నల్లగుంట గ్రామస్తులు పాల్గొని గ్రామం లో నెలకొన్న సమస్యలను సిఐ శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ములుగు సిఐ శంకర్ మాట్లాడుతూ... నల్లగుంట గ్రామస్తుల పిర్యాదు మేరకు గ్రామంలోని పంట పొలాల్లో వేలాడుతూ ఉన్న విద్యుత్ తీగలను విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో గుడుంబా,గుట్కా వంటి తదితర నిషేదిత మత్తు పదార్థాల నిషేదానికి చర్యలు చెప్పాడుతామని అన్నారు. గ్రామంలలో ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన,కొనుగోలు చేసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం విధి నిర్వహన లో అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,అంగన్వాడీ,ఆశ వర్కర్స్, ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు



**ములుగు బ్యూరో,అక్టోబర్23(జనం సాక్షి):** ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్ ను నూతనంగా ఎన్నికైన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ బుధవారం కలెక్టర్ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చము అందించారు. కాగా, కలెక్టర్ నూతన కమిటీ కి ఈ సందర్బంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు ధాన్యం కొనుగోలు సందర్బంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది తలేత్తకుండా చర్యలు తీసుకోవాలని చూచించారు. నియమ నిబంధనలు ఉల్లంగించకూడా రైతుల సంక్షేమం కోసం మిల్లర్స్ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహెూదరి రెడ్డి,కోశాధికారి ఎలగందుల మోహన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్,మరియు ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,అక్కల రఘోత్తం,సంయుక్త కార్యదర్శి భద్రయ్య, ఈసీ బాడీ మెంబర్ ఎల్ లక్ష్మీనారాయణ, బాయిల్డ్ మిల్లర్స్ శ్రవణ్ కుమార్ మరియు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కాంటాలతో నష్టపోతున్న రైతులు

● బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గూగులోతు మధు నాయక్



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 23 (జనం సాక్షి) :** చిల్పూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి కనీస మద్దతు ధర ఇవ్వకుండా ప్రైవేట్ కాంటాలతో ధాన్యం కొనుగోలు జరపడం ద్వారా రైతులు తీవ్రంగా నష్టపో తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గూగులోతు మధు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వం తరపున ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేసినప్పటికీ మధ్య దళారు లు రైతులను మభ్యపెట్టి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా ప్రైవేట్ కాంటాలతో ధాన్యం కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. రైతులను అన్యాయం చేస్తూ దొంగ కంటాలు పెడుతూ రైతులకు గిట్టు బాటుధర లేకుండా రైతు లను మోసంచేసి లక్షల రూపాయలుదండుకుంటున్నా రని అన్నారు. వ్యవసాయ మార్కెట్ అధికారులు, పాలకమండలి తక్షణమే స్పందించి ప్రైవేట్ కాంటాలు ఏర్పాటు చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గూగులోతు మధు నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థులకు సంపద పొదుపుపై అవగాహన అవసరం

● ఎంపీడీవో రమేష్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి సంపద పొదుపుపై అవగాహన అవసరం అని కాగజ్ నగర్ మండల ప్రజా పరిషత్ అధికారి బి .రమేష్ అన్నారు. బుధవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని ఆరెగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 114 మంది విద్యార్థులకు బ్యాంకు పాస్ పుస్తకాలు (జీరో అకౌంట్) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్ష చంద్రశేఖర్, స్టేట్ బ్యాంక్ నజూర్నగర్ బ్రాంచ్ మేనేజర్ సందీప్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి పాఠశాల ఉపాధ్యాయులు రవి, లాలాజీ, మహేష్, కిరణ్, సత్యనారాయణ, పరమశివ, అనిత, సుగుణ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాసిపేట పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

**కాసిపేట అక్టోబరు 23 (జనం సాక్షి) :** పోలీస్ అమర వీరుల స్మరకోత్సవాలను పురస్క రించుకొని కాసి పేట పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఎస్ఐ ప్రవీన్ కుమార్ నిర్వహించారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను, సేవలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహిస్తున్న పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కాసిపేట పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఓపెన్ హౌస్ లో పోలీస్ స్టేషన్ లో ఉండే రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, హిస్టరీ షీట్స్ ,స్టేషన్ లాకప్, స్టేషన్లో ఉపయోగించే ఆయుధాలు, డయల్ 100 వ్యవస్థ పనిచేయు విధానం,పోలీసు వారి యొక్క ముఖ్య విధులు, పోలీస్ యూనిఫాం, ట్రాఫిక్ రూల్స్, నూతన చట్టాలు మరియు ఇతర అంశాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## రిజర్వేషన్లు ఎత్తేసేందుకు కుట్ర చేస్తున్న ప్రభుత్వాలు



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 23 (జనంసాక్షి) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ పేరుతో రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు కుట్ర చేస్తున్నాయని మాల మహానాడు పట్టణ గౌరవ అధ్యక్షులు బైరి మల్ల మొగిలయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పలిగిరి కనకరాజు లు అన్నారు. బుధవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో మాల మహానాడు వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న మహా పాదయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్ ను రాష్ట్ర ప్రచార కార్యదర్శి పలిగిరి కనకరాజు ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగిందని అన్నారు. పాదయాత్రలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు లు పాల్గొంటున్నారని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నల్లాల మురళి, ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి గోక శ్రీనివాస్ పట్టణ ఉపాధ్యక్షులు క్యాతం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ శక్తి క్యాంటీన్ పర్యాటకులకు మంచి భోజనం అందించాలి-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**నెరడిగొండ అక్టోబర్23 (జనంసాక్షి):** మహిళశక్తి క్యాంటీన్ ద్వారా వాటర్ ఫాల్ కు సందర్శించడానికి వచ్చే పర్యాటకులకు మంచి భోజనం అందించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జధవ్ అన్నారు .బుధవారం రోజున బోథ్ మండలంలోని పొచ్చర వాటర్ ఫాల్ దగ్గర ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు.మహిళ శక్తి క్యాంటినులో జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే అనిల్ జాధవ్ లు రుచికరమైన టిఫిన్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాటర్ ఫాల్ కు వచ్చే పర్యాటకులకు మంచి భోజనం అందించాలని,కష్టపడితే కచ్చితంగా ఏదుగుతారని అన్నారు.జలపాతం అభివృద్ధి కోసం కృషి చేసి వీక్షకులను అన్ని సౌకర్యాలు వసతులు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అటవీశాఖ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**బోథ్ అక్టోబర్ 23(జనంసాక్షి)**బోథ్ మండలం లోని ఆయా గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముభరక్ 1,00,116/- చెక్కులను 20 మంది లబ్ధిదారులకు బోథ్ ఎంఎల్ఏ జాదవ్ అనిల్ పంపిణీ చేశారు..అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాది ,అసర పెన్షన్ తదితర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికి ఎంతో ఆదర్శంగా నిలిచింది అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, అధికారులు నాయకులు పాల్గొన్నారు..

## మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం



**బోథ్ అక్టోబర్ 23(జనంసాక్షి)** బోథ్ మండలంలోని పొచ్చేర జలపాతం వద్ద ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ ను బోథ్ ఎంఎల్ఏ జాదవ్ అనిల్, అదిలాబాద్ జిల్లా పాలనాధికారి రాజర్షి షా బుధవారం ప్రారంభించారు .అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ మహిళాలకు కావాల్సిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందిస్తుంది అని వాటిని సద్వినియోగం చేసుకోవాలని మహిళలు ఆర్థికంగా ఎదిగినపుడే సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు.. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలను పారిశ్రామిక వెత్తలుగా ఎదగాలని వారికి కావాల్సిన అన్ని సదుపాయాలను ప్రభుత్వం అందిస్తుంది అని మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.పర్యాటకులకు ఆహ్లాదం అయినా వాతావరణ లో నాణ్యమైన భోజనం అందించాలని మహిళలకు సూచించారు..ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ విగ్రహం పైదాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**నిర్మల్‌బ్యూరో,అక్టోబర్23, జనంసాక్షి,,** సనాతన ధర్మపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ముత్యా లమ్మ విగ్రహం పై జరిగిన దాడి కి నిరసనగా బుధవారం నల్ల బ్యాడ్జిలతో పట్టణంలోని గాంధీచౌక్ లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి మెడిసెమ్మె రాజు మాట్లాడుతూ గ్రామ దేవత అయినా ముత్యాలమ్మ మందిరం పై జరిగిన దాడి హేయమైన చర్య ఇటువంటి దాడులు హిందూ మనోభావాలను తీసే విధంగా వున్నాయని, కాంగ్రెస్ పార్టీ లో వున్నా హిందువులు, బి ఆర్ ఎస్ లో వున్నా ఎమ్మెల్యే లు ఎందుకు స్పందిచరు ఎన్నికల సందర్భంలో హిందువుల ఓట్లు ఎందుకు అడుగుతారు అని ప్రశ్నించారు .హిందువుల ఆరాధ్య దైవం ల జోలికి వచ్చినవారిని కఠినంగా శిక్షించాలని మరో సారి దేవి దేవతల విగ్రహాల జోలికి వచ్చే సాహసం చేయకుండా కఠినంగా శిక్షలు ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు, హిందువులు నిరంతరం చైతన్య వంతులు కావాలని తెలిపారు ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు ఎడిపెల్లి నరేందర్,పద్మాకర్, భీట్లింగ్ నవీన్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఓడిశెల అర్జున్, ఆకుల కార్తీక్, ముప్పిడి రాకేష్, సుంకరి సాయి, విగ్నేష్, పాలిదే మహేందర్, సాధం ఆనంద్, కిషోర్, వెంకట స్వామి, వస్త్రాల శివప్రసాద్, పుదారి నగేష్, అల్లాడి శ్రీనివాస్, జాప విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలి

### బి రెడ్డి సాంబశివ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు




**ఏటూరునాగారం,అక్టోబర్ 23(జనంసాక్షి).**మండల కేంద్రంలో జరిగిన మహాసభలో బి రెడ్డి సాంబశివ, ఎండి దావూద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ.., మండలంలో ప్రధానంగా పోడు భూముల సమస్య తీవ్రంగా ఉందని గతంలో అందరికి హక్కుపత్రాలు రాలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అర్హులైన అందరికీ గిరిజనేతర్లకు కూడా హక్కు పత్రాలు ఇస్తామని వాగ్దానం చేసింది. కాని ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించలేదు. అదేవిధంగా రెవెన్యూ, ఫారెస్ట్ వివాదాల్లో ఉన్న భూమిని జాయింట్ సర్వే నిర్వహించి ఆ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం ఐటిడిఏ లో నిర్వహించవలసిన గవర్నమెంట్ బాడీ సమావేశాలు నిర్వహించాలని, ఐటిడిఏ ద్వారా ఖాళీగా ఉన్న బ్లాక్ లాక్ పోస్టులను భర్తీ చేయాలని అధికారులను కోరారు. ప్రభుత్వం ముందుగా చెప్పిన విధంగా 36 రకాల సన్నధాన్యానికి కాకుండా అన్ని రకాల ధాన్యానికి బోనస్ చెల్లించాలని ప్రభుత్వాన్ని కి విన్నవించారు.అంతేకాకుండా మండల కేంద్రంలో ఇళ్లస్థలాల సమస్య తీవ్రంగా ఉందని అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. గత సంవత్సర వరదలతో కొండాయి లో ఏడుగురు చనిపోయి నారని ఆరోజు కొట్టుకపోయిన బ్రిడ్జి నేటికీ నిర్మాణానికి నోచుకోలేదని వెంటనే బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. మండలంలో రైతులకు ఎలాంటి సాగునీటి సౌకర్యం లేదని అందరూ బోరుబావుల మీద ఆధారపడి వ్యవసాయ చేస్తున్నారని రైతులకు గోదావరి నుండి లిఫ్టు ద్వారా కుంటలకు నిరంధించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రామన్నగూడెం రైతులు సాగు చేస్తున్న కోయగూడెం ఎల్లాపురం శివారులోని సర్వే నెంబర్ 105 లో 20 మంది పేదలు గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వ భూములలో సాగులో ఉన్నారని వారికి పట్టాలి ఇవ్వలేదని వెంటనే సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పై సమస్యల సాధనకు నూతనంగా ఎన్నికైన మండల కమిటీ స్థానిక సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన మండల కార్యదర్శిగా చిటపట రమేష్ తోపాటు 13 మందితో మండల కమిటీ ఎన్నిక ఎండి దావూద్, వసంత నాగయ్య, ఎండి యాకూబ్, బాలోజు రమేష్, భైరబోయిన విష్ణు, బండారి నరసింహులు, తోలెం కిష్టయ్య, బోట కృష్ణ, వీరబాబు, ఎండి అంకుషావలి, బట్ట స్వామి, జాగటి రవితేజ లు మండల కమిటీగా ఎన్నికైనారు.

## ప్రమాదవశాత్తు తాడిచెట్టు నుండి పడిన వ్యక్తికి తీవ్ర గాయాలు



**రేగొండ(గణపురం) అక్టోబర్ 23 (జనం సాక్షి)**ప్రమాదవ శా త్తూ తాడి చెట్టు పై నుండి పడిన వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘ టన మండల కేంద్రం లో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది.స్థానికులుతెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పల్లె అశోక్ తన రోజూ వారి గీత వృత్తిలో భాగంగా నగరంపల్లి శివారు లంబాడి తండా సమీపంలోని తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకు జారిపోవడంతో క్రింద పడిపోయాడు. దీంతో వెంటనే సహచర గీత కార్మికులు భాదితున్ని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో చికిత్స కోసం తరలిం చారు. తలకు బలమైన గాయం కావడంతో బాధితున్ని ప్రభు త్వం ఆదుకోవాలని గౌడ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## రక్తంతో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చిత్రపటం వీరాభిమానం చాటుకున్న భూక్య మోతిలాల్ నాయక్



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 23 (జనం సాక్షి)** మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు వరంగల్ నగరంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన కొండ మురళీధర్ రావు వీరాభిమాని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఉద్యమకారుడు భూక్య మోతిలాల్ నాయక్ కొండా మురళీధర్ రావు పై ఉన్న అత్యంత ప్రేమ అభిమానాన్ని చాటుకునేందుకు తన రక్తంతో కొండ మురళి చిత్రపటాన్ని వేసి తన అమోఘమైన అభిమానాన్ని చాటుకున్నాడు.వరంగల్ హంటర్ రోడ్ లోని శ్రీ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన మేఘా రక్తదాన శిబిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు తాను రక్తంతో వేసిన చిత్రపటాన్ని అందించి తన అభిమానాన్ని మరొకసారి చాటుకున్నాడు.ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ ను మంత్రి సురేఖతోపాటు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ తన వీరాభిమాని కొండ మురళీధర్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు.

## ఉరుసులో ఘనంగా కొండా మురళి జన్మదిన వేడుకలు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 23 (జనం సాక్షి)** మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు బుధవారం వరంగల్ నగరంలోని ఉరుసులో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం యుగంధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్థానికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యుగేందర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అని అన్నారు.ఆయన ఆయురారోగ్య ఐశ్వర్యాలతో నూరేళ్లు సంతోషంగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలోగౌడ సొసైటీ చైర్మన్ మంద వెంకన్న గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని హరి గౌడ్, మాజీ కార్పొరేటర్ నాగపురి వెంకటేశ్వర్లు, గుండెకారి జగన్, పసునూరి రాజు, మండసాగర్, సాయి, నేత, వినీత్, రాజయ్య గౌడ్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఖానాపూర్ అక్టోబర్ 23 (జనంసాక్షి)**ఇటీవల కోతుల దాడిలో మృతి చెందిన పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన బొంగోని లక్ష్మీ కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంగళవారం ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిమి సురేష్, షబ్బీర్ పాషా, అమానుల్లా ఖాన్ లతోపాటు కాలనీవాసులు ఉన్నారు.

# ప్రధానమంత్రి ఉపాధి కల్పన (పిఎంఈజిపి) అవగాహన కార్యక్రమం



**ములుగు ప్రతినిధి,అక్టోబర్ 23(జనంసాక్షి).**కెవిఐబి, డిఐసి మరియు ఎల్ డి ఎం అధికారుల సమక్షంలో ములుగు జిల్లా లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్, రాష్ట్ర కార్యాలయం, తెలంగాణ అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బిసి కమిషన్ అధికారులు పాల్గొన్నారు. వివిధ మండలాలకు చెందిన అనేక మంది భావి పారిశ్రామిక వేత్తలు/నిరుద్యోగ యువకులు/ఎస్‌హెచ్‌జిలు ప్రభుత్వం ద్వారా సబ్సిడీ రుణ పథకం గురించి అవగాహనా మరియు సమాచారంతో కూడిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు, ఇక్కడ తయారీ రంగం లేదా సేవా రంగానికి చెందిన వ్యక్తి గ్రామీ ణ ప్రాంతాల్లో 25% నుండి 35% సబ్సిడీతో ప్రయోజనం పొందవచ్చు. మరియు అర్బన్ ఏరియాలో 15% నుండి 25%. కెవిఐసి నుండి అధికారులు కూడా ఉపాధిని సృష్టించేందుకు ప్రధానమంత్రి యొక్క కమీషన్ మరియు దార్శనికతతో ప్రస్తావించబడిన సమస్యల సత్వర పరిష్కారంపై స్పష్టత ను ఇచ్చారు. ఈ కార్యక్రమం పథకంపై సమగ్ర అవగాహనను అందించడమే కాకుండా మన యువత మరియు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల భవిష్యత్తును రూపొందించడంలో ఈ పథకం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేశారు. అవగాహన సదస్సులో ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్, రాష్ట్ర కార్యాలయం, తెలంగాణ కార్యాలయం నుండి ఆశిష్ వినయ్ బిట్ల పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి



**బేల, అక్టోబర్ 23 ( జనం సాక్షి ) :** మండల కేంద్రంలోని ఆదివాసీ సం క్షేమ పరిషత్, ఆదివాసీ తొమ్మిది తెగల ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్, ఎంపీడీఓ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడే శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అనుసరించి రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ని అమలు పర్చాలని కోరారు. గిరిజన గ్రామాల్లో 29 శాఖ లకు సంబందించిన అధికారులు గిరిజన చట్టలను పకడ్బందీగా అమలు చేయాలని పేర్కొన్నారు.మండల కేంద్రంలోని భూరాన్ పూర్ శివరాం 29/ సర్వే కు సంబందించి ఇప్పటి వరకు ఉన్నత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సిడం నంద కుమార్, కోరంగే సోనేరావ్, చంద్రకాంత్ ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ ఐఏఎస్ అధికారుల సందర్శన



**బేల, అక్టోబర్ 23 ( జనం సాక్షి ) :** మండలంలోని సిర్సన్న గ్రామంలో ట్రైనీ ఐఏఎస్ అధికారులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు పైన ఆరా తీశారు.ఈ సందర్భంగా ట్రైనీ ఐఏఎస్ అధికారులుగ్రామంలోని ప్రధాన వీధుల గుండా తిరుగుతూ గ్రామస్తులతో మమేకమై ప్రభుత్వ పథకాల అమలు గురించి తెలుసుకున్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన ఇంకుడు గుంతలు,మరుగుదొడ్ల నిర్మాణం, రేషన్ షాప్,ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ పిల్లలతో చర్చించి,పల్లె ప్రకృతి వనం ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో అడిగి తెలుసుకు న్నారు.వివిధ క్యాడర్ లకు సంబందించిన శివమ్, పనీత్, సోనియా, నమ్రత, రవికుమార్ ఐదుగురు శిక్షణ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శిక్షణ అధికారులు మాట్లాడుతూ మా శిక్షణలో భాగంగా బుధవారం సిర్సన్న గ్రామానికి రావడం జరిగిందని పేర్కొన్నారు .గ్రామ స్తులు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ,వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వరంగల్ రైల్వేస్టేషన్లో ఆయుర్వేద వైద్య శిబిరం

**వరంగల్ ఎంజీఎం అక్టోబర్ 23 (జనంసాక్షి):**9వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రభుత్వ ఆయుర్వేద బోధనాసుపత్రి మరియు అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనసూయ, హాస్పిటల్ సుపరింటెంట్ డాక్టర్ పద్మావతి, వరంగల్ రైల్వే స్టేషన్ మేనేజర్ బి.బాలరాజు, డాక్టర్లు డా. దుర్గాబాయి, డా.శ్రీదేవి, డా.కమల కుమారి, డా. ప్రశాంత్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు డా. సాంబమూర్తి, నేషనల్ ఆయుష్ మిషన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. శ్రవణ్, హెల్త్ ఇన్‌స్పెక్టర జి.మధు ఇతర వై ద్య సిబ్బంది కాలేజీ విద్యార్థులు పాల్గొని 200 మంది కి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితం గా మందులు పంపిణీ చేయడం జరిగింది.

## ఓంకార్ ఆశయ సాధనకై కృషి చేయాలి



**నల్లబెల్లి అక్టోబర్ 23 (జనంసాక్షి):** ఎం సి పి ఐ (యు) వ్యవస్థాపకుడు, ఎర్ర జెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ ఆశ సాధనకై మనమందరం కృషి చేయాలని ఎం సి పి ఐ (యు) మండల కార్యదర్శి దామ సాంబయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు లెంకాలపెల్లి గ్రామంలో మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు అధ్యక్షతన ఓంకార్ 16వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓంకార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దొరలు, భూస్వాముల దోపిడికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి మద్ది కాయల ఓంకారని కొనియాడారు. ఎదురొడ్డి పోరాడిన గొప్ప కమ్యూనిస్టు ఉద్యమకారుడు ఓంకారని అన్నారు. అతని చరిత్ర నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలోఆటోయూనియన్‌సభ్యులు,తదితరులుపాల్గొన్నారు

## కోట గుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



**రేగొండ,(గణపురం) అక్టోబర్ 23 ( జనం సాక్షి)**కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు గోశాల గోమాతలకు గణపురం మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన పులిగిల్ల కవిత రవి దంపతులు దాన బస్తా లను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాధా రంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదా లను అందజేశారు.గోసాల గోమాతలకు దాన బస్తాలు అందజేసిన దాతలకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

చిట్యాల అక్టోబర్ 23 (జనంసాక్షి) ఇటీవల తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న మండలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన పర్ల పెల్లి కుమార్ కు చెందిన సెల్ ఫోన్ ను తిరిగి చిట్యాల పోలీసులు బుధవారం అప్పగించారు. తన మొబైల్ పోగొట్టు కున్నట్లు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ సహకారంతో విచారణ జరిపి మొబైల్ ఫోన్ గుర్తించినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. కాగా దొరికిన మొబైల్ ఫోన్ ను తిరిగి అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ గుర్తించడంలో కృషి చేసిన కానిస్టేబుల్ లాల్ సింగ్, ఉమెన్ కానిస్టేబుల్ కోమల, మమత లను ఎస్సై అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సైలు మహేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనె ప్రజలకు సంక్షేమ పథకాలు

## జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి



**బచ్చన్నపేట ( జనం సాక్షి)** కాంగ్రెస్ పరిపాలననె ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం బచ్చన్నపేట మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం నాగేశ్వరరావు తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడ్డ పది నెలల్లోనే రెండు లక్షల రైతు రుణమాఫీ. 500 కే వంటగ్యాస్. 200 యూనిట్లకు ఉచితకలంటే. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత దేశంలోనే ఎక్కడ లేదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం చేయలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ప్రతిపక్షాల మాటలు ఎప్పుడూ నమ్మవద్దని అన్నారు. ఐకెపి సెంటర్ లోనే ధాన్యం అమ్మి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకటాచారి. మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి.ఐకెపి సిబ్బంది . కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల జిల్లా కార్యకర్తలు. నాయకులు పాల్గొన్నారు

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సెంట్రల్ జోన్ డిసిపి



**వరంగల్ ఎంజీఎం అక్టోబర్ 23 (జనంసాక్షి)** :పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఐఎంఏ హాలులోఎంజియం రక్తనిది సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బుధవారం సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా ప్రారంభించారు. ఈ శిబిరానికి మట్టేవాడ , ఇంతేజార్ గంజ్ , మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలోని యువకులతో పాటు పోలీస్ అధికారులు ఉత్సాహం ఈ రక్తదాన పాల్గోని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానము చేసిన వారికి డీసీపీ మేడం చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్తీ డ్రింక్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఏ సి పి నందిరాం నాయక్, ఇన్స్ స్పెక్టర్లు తుమ్మ గోపి, సుకూర్, వెంకటరత్నంతో పాటు యం. జి. యం రక్తనిది ఇంచార్జ్ మేరీ మరియు ఎస్. ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీని రద్దు చేయాలి

## బీసీ సెల్ జిల్లా నాయకుడు తాటికొండ సంపత్



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 23, ( జనం సాక్షి ) :**ఇటీవల ఎవరికి తెలియకుండా ఏకపక్షంగా వేసిన ఇందిరమ్మ కమిటీని రద్దు చేసి తాటికొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ,పార్టీముఖ్యుల సమక్షంలో ఇందిరమ్మ కమిటీని ఎన్నుకోవాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకుడు తాటికొండ సంపత్ యాదవ్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పార్టీ కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న మాకు తెలియకుండా కొత్తగా వచ్చిన కొందరు తమఇష్టానుసారంగా మాకు పార్టీ విషయాలు తెలియకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవటం పార్టీకి రాబోయేకాలంలో నష్టం వాటిల్లుతుందని అన్నా రు. ఇప్పటికైనా కొత్తగా పార్టీలోకి వచ్చినవారు తమ పద్ధతి మార్చుకోవాలని ఈ సందర్భంగా కోరారు. లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవం



**భైంసా అక్టోబర్ 23 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, భైంసా జి పి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో రసాయన శాస్త్ర విభాగం తరపున అంతర్జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కర్రల బుచ్చయ్య మాట్లాడుతూ ఈ సందర్భంగా 40 మైక్రాల కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్కు కళాశాలలో నిషేధించామని ఇకనుండి వాడమని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ మరియు ఉపన్యాస పోటీ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసన్న శాస్త్ర విభాగం అధిపతి రఘునాథ్ , ఆచార్యులు పిజిరెడ్డి, రవికుమార్, పవన్ పాండే, శంకర్, ఓం ప్రకాష్, సంతోష్ ,హర్ష సుల్తానా, శ్రావణ్య ,రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేత

## కన్నాయిగూడెం కాంగ్రెస్ నాయకులు



**కన్నాయిగూడెం అక్టోబర్ 23. జనంసాక్షి,**,బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన జంబుల, సమ్మక్క, ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఇది తెలుసు కున్న కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి. జాడి రాంబాబు, మరియు మండల నాయకులు.సమ్మక్క కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం కూరగాయలు, వంట సామాగ్రి ఇచ్చి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అడగ ఉంటామని సీతక్క సేవలు ఎప్పటికి ప్రజాసేవకే అంకితం. అని తెలిపి వారి కుటుంబానికి మేమున్నామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు యూత్ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 23 (జనం సాక్షి)** కమలాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బుధవారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి రానున్న ధాన్యం వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన గ్రేయిన్ క్యాలిపర్ యంత్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఉమారాణి, డిఆర్డిఓ నాగ పద్మజ, తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో బాబు, సివిల్ సప్లై డీటీలు నాగేంద్ర ప్రసాద్, రమేష్, ఇతర అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి



**పరకాల అక్టోబర్ 23 (జనం సాక్షి):-**పరకాల నియోజకవర్గం పరకాల పట్టణం , మండల పరిధిలోని పదిమంది లబ్ధిదారు లకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం రోజున పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హనుమకొండలోని తన నివాసంలో అందజేశారు. పరకాల చెందిన లబ్దిదారులు టీ.కళావతి, డి.నిర్మల, వి.ప్రభాకర్, జే. రాజేశ్వరి, బి.సిద్ధు, కే. సుధాకర్, ఎం.సుధాకర్, కె.వీరభద్రయ్య, టి.శంకరయ్య, పి.రాజమౌళి, ఎండి సోహైల్ అలీ, టీ.కనకలక్ష్మి, ఎం.రాజు ,కే.సంతోష్ లకు చెక్కులు అందచేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ,బొచ్చు శ్రీధర్, దార్న వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు జన్మదిన వేడుకలు



**శాయంపేట అక్టోబర్ 23 (జనం సాక్షి):-**హనుమకొండ జిల్లా శాయ ంపేట మండల కేంద్రం లో మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు 61 వ జన్మదిన వేడుకలు బుధ వారం రోజున ఘనంగా నిర్వహిం చారు.మాజీ ఎంపీటీసీ వినుకొండ శంకరాచారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శంకరాచారి మాట్లాడుతూ కొండా దంపతులు శాయంపేట మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చింతల అరుణ భాస్కర్ ,మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి సాదిక్, మండల ఐ ఎన్ టి సి అధ్యక్షులు మారపల్లి రాజేందర్, మాడిశెట్టి చిరంజీవి, కాంగ్రెస్ సీనియర్ సామల బుజ్జన్న ,ఏమి శెట్టి ప్రభాకర్ ,పరికరాల స్వామి, అంకేశ్వరపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు తక్షణమే రద్దు చేయాలి

**ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసీ లకు అన్యాయం.**
**5% లేనివాళ్లు 10% ఎట్లా అమలు చేస్తారు**



**భీమదేవరపల్లి:అక్టోబర్23(జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మొన్న విడుదల చేసిన ఉపాధ్యాయ ఉద్యోగములలో బీసీలకు చాలా అన్యాయం జరిగింది.నిరుద్యోగులు బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులు ముఖ్యంగా బిసి విద్యార్థి విద్యార్థినీలు కష్టపడి లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకొని పోటీ పరీక్షలు రాసి ఉద్యోగం వస్తుందని సంతోషంగా ఉన్న తరుణం లో ఈ డబ్ల్యూ ఎస్ మూలంగా ఉద్యోగాలు పోగొట్టుకోవడం జరిగింది.వాటి వివరాలు ఇలా ఒక జిల్లాలో 6వ ర్యాంకు వచ్చిన బి.సి(డి) అబ్బాయికి స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రంలో ఉద్యోగం రాలేదు కానీ 42వ ర్యాంకు వచ్చిన ఓసి అబ్బాయికి ఉద్యోగం వచ్చింది, మరొక జిల్లాలో 61 ర్యాంకు వచ్చిన ఎస్సీ అమ్మాయికి ఉద్యోగం రాలేదు 452 వచ్చిన ఓసి అమ్మాయికి ఉద్యోగం వచ్చింది ,మరో జిల్లాలో 70 వ ర్యాంకు వచ్చిన అమ్మాయికి ఉద్యోగం రాలేదు 10వ ర్యాంకు వచ్చిన ఓసి అమ్మాయికి ఉద్యోగం వచ్చింది. 70 ర్యాంకు వచ్చిన బీసీ(డీ)అబ్బాయికి జాబ్ రాలేదు కానీ 385 ర్యాంకు వచ్చిన ఓసి అబ్బాయికి ఉద్యోగం వచ్చింది,33 జిల్లాలలో ఇదే పరిస్థితి ఉంది. తెలంగాణ ప్రభుత్వం 11 వేయిల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయగా ఈ డబ్ల్యూ ఎస్ 10 శాతం రిజర్వేషన్ వల్ల బిసి ,ఎస్సి ,ఎస్టి బిడ్డలకు ముఖ్యంగా బీసీ బిడ్డలకు రావలసిన 1100 ఉద్యోగాలు రాకుండా పోయాయి ఓసి సామాజిక వర్గానికి చెందిన రావడం జరిగింది. 2 శాతం ఉన్న వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించి ఉద్యోగాలు భర్తీ చేయాలి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ వల్ల అగ్రకులాల పిల్లలకు ఎక్కువ ఉద్యోగాలు కట్టబెట్టడం జరిగింది ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి రిజర్వేషన్లు ఎక్కడా లేవు ఏ దేశ రాజ్యాంగమైన అనుమతిస్తుందా తరాల నుండి దోపిడికి గురైన కులాలకు సామాజికంగా వివక్షలకు గురవుతూ నిజానికి ఎస్సీ ఎస్టీ బీసీలు ఫలాలు అందుకుంటున్న సమయంలో కష్టపడి చదువుతూ ఉద్యోగాలు పొందుతారని తల్లిదండ్రులు సంతోషించారు.కానీ ఈ.డబ్ల్యూ. ఎస్ రిజర్వేషన్ తీసుకువచ్చిన బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని సవరించి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చింది. బీసీ బిడ్డల నోట్లో మట్టి కొట్టింది ఉపకార వేతనాలు పొందాలంటే ఎస్సీలకు రెండు లక్షల ఆదాయ సర్టిఫికెట్ అవసరం బీసీలకు 3 లక్షలకు ఆదాయ సర్టిఫికెట్ ఉండాలి కానీ అగ్రవర్ణాల కులాలకు మాత్రం ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్స్ 8 లక్షలకు ఆదాయం వరకు అనుమతించడం చాలా బాధాకరం ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు తక్షణమే తొలగించి ఎస్సీ ఎస్టీ బీసీ బిడ్డలకు న్యాయం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం.

# బెల్ట్ షాపులను మూసివేయాలి



**పరకాల రూరల్ అక్టోబర్ 23 (జనం సాక్షి):-**పరకాల ఎక్సైజ్ శాఖ పరిధిలోని దామెర, ఆత్మకూరు, పరకాల, శాయంపేట మండలాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ జరుగుతూ మద్యం ను అధిక రేట్లకు అమ్ముతూ దోచుకుంటున్న బెల్టు షాపులపై చర్యలు తీసుకొని వాటిని మూసివేయాలని, నిబంధనలు పాటించని వైన్ షాప్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) ఆధ్వర్యంలో పరకాల లోని ఎక్సైజ్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ జబ్బర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి తిరుపతి మాట్లాడుతూ మండలాల్లో వైన్ షాపు నిర్వాహకులు సిండికేట్గా ఏర్పడి అక్రమ దందా చేస్తున్నారని, బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ అధిక ధరలకు మద్యాన్ని అమ్ముతూ దోచుకుంటున్నారు, వైన్స్ షాపుల్లో కొన్ని బ్రాండ్లకు కృత్రిమ కొరతను సృష్టిస్తూ, బెల్ట్ షాపులకు సప్లై చేస్తున్నారు. వైన్ షాపుల్లో యజమానిలు అధిక ధరలకు బెల్టు షాపులకు మద్యం సరాఫరా చేయడం బెల్టు షాపులు వాటిపై రేట్లు పెంచి అమ్మడం జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోక పోవడంలో అనేక అనుమానాలకు తావిస్తుందని, అధికారులు నిర్లక్ష్యం వల్లే బెల్ట్ షాపులు వైన్ షాపులు యజమానులు రెచ్చిపోయి ఇష్టానుసారంగా మద్యం వ్యాపారం చేస్తున్నారని, గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని, వైన్ షాపులకు పర్మిట్ రూములకు అనుమతులు ఇస్తే బార్లను మించి పోతున్నారని, తినుబండారాల్లో నాణ్యత పాటించడం లేదు శుభ్రత పాటించడం లేదు, అధికారుల పర్యవేక్షణ లేదు. ఇష్టానుసారంగా మద్యం పేరుతో రద్దు చేయాలని తిరుపతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్, నాయకులు మడికొండ ప్రశాంత్, కే ప్రవీణ్, అనిల్, కుమార్ లు పాల్గొన్నారు.

## కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణి



**నూగూర్ వెంకటాపురంఅక్టోబర్ 23(జనం సాక్షి ):-**మండలం కేంద్రంలోని కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 300 కుటుంబాలకు నిత్యవసర సరుకులు కూరగాయలు,దుప్పట్లు ,టవల్స్, బియ్యం ,నూనె,సరుకులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్,ఎస్సై కొప్పుల తిరుపతి రావు కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్ధురాజు, చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి ఐ బండారి కుమార్ మాట్లాడుతూ కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ చేసే పనులను అభినందించారు.కాఫేడ్ సంస్థ మరెన్నో ఇలాంటి కార్యక్రమాలు చేయాలని కోరారు.సఖి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ములుగు జిల్లా సఖి విభాగం కల్పన మాట్లాడుతూ సఖి గురించి ప్రజ లకు వివరించారు.మహిళలకు ఏ సమస్యవున్న వారిని సంప్రదించాలని తెలిపారు. బాలల పరిరక్షణ విభాగం నుంచి ఎల్సిపిఓ సంజీవ్ మాట్లాడుతూ మహిళలకు అనేక చట్టాలున్నా గ్రామాలలో ముఖ్యంగా ఏజెన్సీ లో బాల్య వివాహాలు జరగకుండా ఉండాలని అన్నారు.అలాగే కుటుంబంలో ఆడపిల్లలను జాగ్రత్తగా కాపాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్థురాజు వారియొక్క సిబ్బందిని అభినందించారు. వారు ఈ సంస్థకు చేస్తున్న సేవలకై వెంకటాపురం సి ఐ బండారు కుమార్ చేతులమీదుగా సత్కరించారు. కాంగ్రెస్ నాయకులు చిడం శివ,సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో కాఫెడ్ సంస్థ వలన చాలా అభివృద్ధి జరుగుతుందని సంస్థను అభినందించారు . ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్స్. గొంది మండల కాంగ్రెస్ నాయకులు. కల్పన సంజీవ్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ విజేత కు సన్మానం



**జనం సాక్షి ప్రతినిధి మంచిర్యాల.**జాతీయ స్థాయిలో కిక్ బాక్సింగ్ పోటీలలో విజయం సాధించిన కీర్తి అగర్వాల్ ను మంచిర్యాల ఫిట్నెస్ సెంటర్ నిర్వాహకులు దారా కుమార్ సన్మానం చేశారు . మంచిర్యాల పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఫిట్‌నెస్ సెంటర్ నిర్వాహకులు కిక్ బాక్సింగ్ పోటీలలో జాతీయ స్థాయిలో రాణించిన అగర్వాల్ కు,శిక్షణ ఇచ్చిన కోచ్ కు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఫిట్నెస్ సెంటర్ నిర్వాహకులు దారా కుమార్ మాట్లాడుతూ... కీర్తి అగర్వాల్ ఈనెల 15 నుంచి 22 తారీకు వరకు నోయిడాలో జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో కీర్తి అగర్వాల్ ఉన్నత స్థాయిలో నిలిచి బహుమతులు సాధించారని తెలిపారు. అంతేకాకుండా రుతిక్ లో జరిగిన కిక్ బాక్సింగ్ లో కూడా గోల్డ్ మెడల్ సాధించారని తెలిపారు. కీర్తి అగర్వాల్ తన కిక్ బాక్సింగ్ పోటిలలో విజయం సాధించి మన మంచిర్యాలకు చాలా మంచి పేరు తీసుకొచ్చిందని పేర్కొన్నారు.ఇక ముందు కూడా ఇలాంటి ఎన్నో అవార్డులు రివార్డులు అందుకుని ఉన్నత విజయాలు సాధించాలని కోరారు. సిస్ ఈ జాతీయ స్థాయి క్రీడలకు కోచింగ్ ఇచ్చిన, చిలువేరు రాజేష్‌ను సేవలను కొనియాడారు . అదే విధంగా యువత అంతా కూడా క్రీడల వైపు మొగ్గుచూపి ఉన్నత స్థాయిలో ఉండాలని మేము కోరుకుంటున్నాం, యువత చెడు మార్గం పట్టకుండా దురాలవాట్లకు బానిసలు కాకుండా ఉండాలి, అప్పుడే యువత విజయాల వైపు అడుగులు వేస్తారు ఈ కార్యక్రమంలో తుల ఆంజనేయులు ,రామన్న శ్రీనివాస్ ,తోట వెంకటేశ్వర్లు, శ్రీనాథ్ ,శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్, అశోక్ తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులు



**భీమిని. జనం సాక్షి 23 అక్టోబర్.**పోలీస్ అమరవీరుల స్మరకోత్స వాలలో భాగంగా బుధవారం భీమిని పోలీస్ స్టేషన్లో ఎస్సై విజయకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థుల చే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను, సేవలను స్మరించు కుంటూ అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహిస్తున్న పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం శ్రీనివాసులు (ఐజి) ఐపీఎస్ , మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు భీమిని పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఓపెన్ హౌస్ లో పోలీస్ స్టేషన్లో ఉండే రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, హిస్టరీ షీట్స్ ,స్టేషన్ లాకప్, స్టేషన్లో ఉపయోగించే ఆయుధాలు, అవి పనిచేసే విధానం డయల్ 100 షి టీం వ్యవస్థ పనిచేసే విధానం,పోలీసు వారి యొక్క ముఖ్య విధులు, పోలీస్ యూనిఫాం,ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీ నూతన చట్టాలు మరియు ఇతర అంశాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పోలీసులు రోజువారి విధుల్లో అత్యంత కీలకంగా వ్యవహరించే కమ్యూనికేషన్ విధానం వివరించి విద్యార్థులచే పోలీస్ కంట్రోల్ రూమ్ చేత మాట్లాడించడం తో పాటు ఓపెన్ హౌస్ కార్యక్రమానికి హాజరైన విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆసక్తి గా తిలకించారు పోలీసు వారితో కలిసి పోలీస్ వ్యవస్థ యొక్క పనితీరు సమాజం లో పోలీసుల పాత్ర పలు విషయాలపై తెలుసుకొని ఆనందం వ్యక్తపరిచారు.

## మెరుగైన ఫలితాల కోసం కృషి చేయండి
## కౌన్సిలర్ చెందులాల్



**భైంసా అక్టోబర్ 23 జనం సాక్షి**నిర్మల్ జిల్లా,ఉపాధ్యాయులు మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని బైంసా పట్టణ నాలుగవ వార్డ్ కౌన్సిలర్ చందూలాల్ సూచించారు, ఏపీ నగర్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో నూతనంగా విధుల్లోకి చేరిన ఉపాధ్యాయులను సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు, ప్రభుత్వ వసతులను సద్వినియో గపరచి మెరుగైన ఫలితాలకు ఉపాధ్యాయులువిద్యార్థులను తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు, ప్రధానోపాధ్యాయులు, శంకర్,, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు మోహన్, మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు చోండిరాజేశ్వర్,ప్రాథమిక ఉన్నత ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

# 2 కె రన్ విజవంతం

**బోథ్ అక్టోబర్ 23(జనంసాక్షి)**పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం స్థానిక బస్టాండ్ నుండి వేంకటేశ్వర ఆలయం వరకు నిర్వహించిన 2 కె రన్ విజవంతం అయింది అని బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ అన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని ఇలాగే ఉత్సాహంతో ముందుకు సాగుతూ జీవితం లో ఉన్నత విజయాలు సాధించాలన్నారు..రన్ లో గెలుపొందిన యువకులకు బహుమతులు అందజేశారు.. ఈ కార్యక్రమం లో ఎస్ఐ ప్రవీణ్,మధు కృష్ణ, పోలీస్ సిబ్బంది బోథ్ వాసులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి
## ఆధ్వర్యంలో అన్నదానం



బెల్లంపల్లి, అక్టోబర్ 23, (జనంసాక్షి )బెల్లంపల్లి పట్టణం కాంటా చౌరస్తాలో బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో 288వ సారి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేటి కార్యక్రమం భారత మాత ముద్దు బిడ్డ, ఆదర్శ ప్రాయుడు రతన్ టాటా జ్ఞాపకర్తం జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ రతన్ టాటా మృతికి చింతిస్తూ ఆయన పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని కోరుకుంటూ ఆయన జ్ఞాపకార్థం జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం లో యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్ర మంలో సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని, . ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కోశాధికారి కోడిపెల్లి గిరిప్రసాద్, గౌరవ సలహాదారులు సుంకే సతీష్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ కొండేజు ఆత్మీయ సమ్మేళనం



**కాటారం అక్టోబర్ 23( జనం సాక్షి )** విశ్వకర్మ జాతి సేవకుడు, విశ్వ కర్మ టివి ఛానల్ అధినేత కొండొజు నరసింహ చారికి కాటారం విశ్వకర్మ సేవా సంఘం తరపున బుధవారం ఘన స్వాగతం పలికారు. కాటారం విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి శ్రీనివాసాచారి నివాసంలో కొండొజుకు కులస్తుల అందరు కలిసి శాలువతో సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొండజు నరసింహచారి మాట్లాడుతూ విశ్వకర్మ జాతీయులు ఐక్య మత్యంతో కలిసి కట్టుగా ఉండాలని సమస్య ఎవరికి వచ్చిన అందరరు సంఘటితం కావాలని అన్నారు. విశ్వకర్మ వృత్తి లేవని మనోదర్యం కోల్పోయి ఆత్మ హత్యలు చేసుకోవద్దని ఆయన అన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండపర్తి శ్రీనిసాచారి, మండల అధ్యక్షులు జనార్దన్ చారి, వంగల దేవేంద్రాచారి, విశ్వనాథుల రమేష్ చారి, అందే భాస్కర్ చారి,కట్ట కొటేశ్వరాచారి, బ్రహ్మచారి, బస్వచారి,రమణాచారి, పూసాల, గణపతి, రాంప్రసాద్, విజయగిరి రమేష్, ఓదెల సదానందం, రంగు శ్రీనివాస్, కొండపర్తి రమేష్, కాగితపు ఓదెల చంద్రయ్య,బోనాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు
## ఎం పీ ఓ రత్నాకర్ రావు



**ఖానాపూర్అక్టోబర్23 (జనంసాక్షి)** గ్రామ పంచాయతీల పరిధిలో అనుమతి లేని అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఎంపిఓ రత్నాకర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని మస్కాపూర్ గ్రామ శివారులో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని నిలిపివేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధాన దారి పక్కన అక్రమంగా నిర్మిస్తున్నారని తెలుసుకొని పంచాయతీ కార్యదర్శి సదరు యజమానికి నోటీసులు జారీ చేసినప్పటికీ బేకాతరు చేశారని అన్నారు. నిర్మాణాన్ని నిలిపివేస్తామన్న యజమాని నిలిపివేయకుండా పను లు యధావిధిగా కొనసాగించడంతో ఎంపీఓ రత్నాకర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పనులు నిలిపివేయాల్సిందిగా పంచాయతీ కార్యదర్శి కల్పనను ఆదేశించారు. అక్కడ నిర్వహిస్తున్న పనిముట్లను గ్రామపంచాయతీకి తరలించాలని ఆదేశించడంతో అక్కడి కంకర మిక్చర్ యంత్రాన్ని పంచాయతీ ట్రాక్టర్ సహకారంతో గ్రామపంచాయతీకి తరలించారు. సదరు యజమానిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కార్యదర్శి చెప్పారు.

# ఆర్కేపీ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 23 (జనంసాక్షి) :** పోలీస్ అమరవీరుల స్మారకోత్సవాలలో భాగంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని పట్టణ ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల త్యాగాలను, సేవలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహిస్తున్న పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు ఆదేశాల మేరకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, హిస్టరీ షీట్స్ ,స్టేషన్ లాకప్, స్టేషన్ లో ఉపయోగించే ఆయుధాలు, డయల్ 100 వ్యవస్థ పని చేయు విధానం, పోలీస్ ముఖ్య విధులు, పోలీస్ యూనిఫామ్, ట్రాఫిక్ రూల్స్, నూతన చట్టాలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు జంగు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ 84వ వర్ధంతి వేడుకలు



**మహాదేవపూర్:అక్టోబర్23 (జనంసాక్షి)**కొమరం భీమ్ పోరాటం వల్లనే ఆదివాసీల బతు కుల్లో వెలుగులు అని ఆయన ఆశయాలను యువత ఆదర్శ ంగా తీసుకోవాలని ఆదివాసి జేఏసీ జిల్లా అధ్యక్షులు గురుసింగబాపు అన్నారు. బుధవారం రోజున మహాదేవపూర్ మండల కేంద్రంలోని కొమరం భీం 84 వ వర్ధంతి సందర్భంగా కొమరం భీం విగ్రహానికి ఏటూరునాగారం ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి భీమ్రావు మహాదేవపూర్ నాయబ్ తాసిల్దార్ కృష్ణ మండల పరిషత్ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నివాళి అర్పించి పూల మాల వేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పాలకులు పట్టించుకోవడంలేదని ఈ ప్రాంతంలో ఐటీడీఏ ఆఫీసును ఏర్పాటు చేయాలని పాత మాడ ఆఫీసును పున: ప్రారంభించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏ టి డి ఓ క్షేత్రయ్య మహాదేవపూర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ ఏ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి మాడేకుమార్ ఆదివాసి జిల్లా అధ్యక్షులు జయశంకర్ దెబ్బ రాష్ట్ర నాయకులు కుడిమేత సమ్మయ్య.తదితరులు ఉన్నారు

## ఆరోగ్య కేంద్ర డాక్టర్ పై బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

**కాటారం అక్టోబర్ 23 ( జనం సాక్షి )** కాటారం ఆరోగ్య కేంద్ర డాక్టర్ మండల పరిధిలో నిన్న జరిగిన కాటారం మెడికల్ ఆఫీసర్ మంథని మౌనిక తన విధుల పట్ల నిర్లక్ష్యం చేసిందని టిఆర్ఎస్ మండల ఇంచార్జ్ జోడి శ్రీనివాస్ ఆరోపిస్తూ మండల మంథని మౌనికపై జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేశారు ఫిర్యాదు చేస్తూ అట్టి లెటర్ ను మండల పరిధిలోని విలేకరులకు సమాచారం నిమిత్తం తెలియజేశారు మండలంలో డెలివరీ వచ్చే మహిళ పట్ల అసభ్యంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు ఈ నిర్లక్ష్యం వలన వచ్చే రోజులు డెలివరీ పేషెంట్లు నాన్న ఇబ్బందులు పడుతున్నారని వారి పేర్కొన్నారు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆసుపత్రిలోనే డెలివరీ కావాలని నిబంధనలు పెట్టి ఎన్నో ప్రచారాలు చేస్తూ ప్రభుత్వం పేదల పక్షాన చేస్తుందని వారి పేర్కొన్నారు కానీ సంబంధిత డాక్టర్ పేదలకు న్యాయం చేయడం లేదని వారు పై అధికారులకు దరఖాస్తు సమర్పించారు

## హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద టిప్పర్ బోల్తా



**భీమదేవరపల్లి:అక్టోబర్23(జనం సాక్షి)** వేగంగా వచ్చిన ఓవర్ లోడ్ తో టిప్పర్ బోల్తా పడిన ఘటన భీమదేవరపల్లి మండలం కేంద్రంలో హెచ్.పీ పెట్రోల్ బంక్ వద్ద బుధవారం హుస్నాబాద్ నుండి హనుమకొండ వెళ్తున్న సమయంలో డ్రైవర్ అతివేగం కారణంగా మొరం టిప్పర్ బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మల్లంపల్లి గ్రామానికి చెందిన మేకల కొమురయ్య, అతని భార్య జయ బైక్ పై ముల్కనూరుకు వెళ్తున్నారు. వెనుకనుండి మొరం లోడుతో వస్తున్న టిప్పర్ అతివేగంగా వచ్చింది.ఎదురుగా వెళ్తున్న బైక్ ను తప్పించబోయి టిప్పర్ బోల్తా పడింది. టిప్పర్ వాహనం బైక్ కు తగలడంతో దంపతులు కింద పడి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా కొమురయ్య, జయలను అత్యవసర చికిత్స నిమిత్తం హుస్నాబాద్ కు తరలించారు. కొమురయ్య కు చేయి విరగగా, అతని భార్య జయ తలకు తీవ్ర గాయమైంది. పరిస్థితి విషమంగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. 24 గంటలు నిర్విరామంగా, అతివేగంగా, అజాగ్రత్తగా టిప్పర్ వాహనాలు నడుపుతున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీ ధర్



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్23(జనం సాక్షి)**:ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అందు కోసం డాక్టర్లు, సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీ ధర్ అన్నారు. జిల్లాలోని బయ్యారం ఆరోగ్య కేంద్రాన్ని ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డి యం హేచ్ ఓ ల తో కలిసి ఆకస్మికంగా సందర్శించి అందుతున్న సేవలను అలాగ వివిధ కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది బయ్యారం పరిది లో గృహ సందర్శన సమయంలో, ప్రజలకు ఆరోగ్య%శీ% పట్ల తీసుకోవలసిన జాగ్ర త్తల గురించి అవగాహన కలిగించాలన్నారు. మాతా శిశు సంరక్షణ, ఎన్ సి డి, టీబీ తదితర జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు.తెలిపినారు. ప్రతిరోజు సబ్ సెంటర్ల నుండి అన్ని వ్యాధిగ్రస్తుల వివరాలను ఐ హెచ్ ఐ పి పోర్టల్ లో ( ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్ ) నమోదు చేయాలని తెలిపారు.ఎవరైనా తమ విధులను నిర్లక్ష్యం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ , డాక్టర్ ప్రమీల రావు, డాక్టర్ సారంగము, వైద్యాధికారి డాక్టర్ సాగర్ డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ , సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, పల్లె దవాఖాన వైద్య అధికారులు, యంయల్యచ్‌పి లు సూపర్ వైజర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధులు, వికలాంగులను ఆదరించాలి

### బాలవికాస ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



**తొర్రూరు టౌన్, అక్టోబర్ 23 (జనం సాక్షి)** అనాధ వృద్ధులు, వికలాంగులను ప్రతి ఒక్కరు ఆదరించాలని బాలవికాస ప్రతినిధులు పి.సుజాత అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని బాల వికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ భవనంలోని అనాధ వృద్ధులు, వికలాంగులకు నిత్యవసర వస్తువులు, బట్టలు, బెడ్ సీట్లు, పిల్లలకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాల వికాస ప్రతినిధి సుజాత మాట్లాడుతూ ఎంతోమంది అనాధ వృద్ధులకు అండగా ఉంటూ వారికి కొడుకులు,బిడ్డలు లేకుండా ఇబ్బంది పడే వారికి బాలవికాస అండగా ఉందన్నారు.ఎంతోమందికి సొంత పిల్లలు ఉండి కూడా పట్టించుకోకుండా ఉన్నారని, అలాంటి వారికి లేని అదృష్టం మా అందరికీ వచ్చిందన్నారు.బాలక్క అందరి కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో మంచిదన్నారు.బాలక్క సహకారంతో ఎంతోమంది ధర్మదాతల సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించి 100 మంది అనాధ వృద్ధులు, వికలాంగులకు నిత్యవసర సరుకులు వస్తువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.సహకరించిన దాతలకు బాలవికాస తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు వై.రమ,మెయిన్ కో-ఆర్డినేటర్ ఎం.రమ, జె. శైలజ, శోభారాణి,ఎం.సరిత,దాతలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, సొసైటీ డైరెక్టర్ జనార్ధన్ రాజు, కాంగ్రెస్ నాయకులు పెద్ది ప్రవీణ్, పద్మ కిరాణం నిర్వాహకులు ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న డిఎంహెచ్వో వెంకటరమణ



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 23 (జనం సాక్షి)** వరంగల్ హంటర్ రోడ్ లోని ఎస్.వీ. కన్వెన్షన్ హాల్లో మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు బర్త్డే సందర్భంగా వరంగల్ జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. కే .వెంకటరమణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబరం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. కే .వెంకటరమణ మాట్లాడుతూ రక్త దానము ప్రాణదానంతో సమానము ప్రతి యువత ఇతరుల ప్రాణాలను కాపాడడానికి రక్తదానం చేయడము వారి ఆరోగ్యానికి సమాజానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపినారు. ఈ రెడ్ క్రాస్ సొసైటీ కార్యక్రమంలో విశేషంగా ప్రజలు ముందుకు వచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొన్నందుకు సంతోషం వ్యక్తం చేసినారు .ఈ శిబిరంలో ఎవరికి ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్న వారికి ఉచితంగా అవగాహన కల్పించడం ,చికిత్స అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎన్. గోపాల్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. మోహన్ సింగ్ , ఎం.జి.ఎం. పి.పి.యూనిట్ డాక్టర్ ఎం.యశస్విని,డెమో అనిల్ కుమార్, సూపర్వైజర్ నర్మదా , జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా , పల్లె దావఖన డాక్టర్లు నరేష్ కుమార్, శివరాజ్, దివ్య, పల్లవి, వేదవి, పరిమళ, మౌనిక, సౌమ్య శ్రీ మరియు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## కాంటింజెంట్ వర్కర్ల రాష్ట్ర అధ్యక్షుడిగా కొలనుపాక హరిప్రసాద్



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 23 , ( జనం సాక్షి ) :** కాంటింజెంట్ వర్కర్ల రాష్ట్ర అధ్యక్షుడిగా రెండవసారి మండల కేంద్రంలోని శివుని పెల్లి గ్రామానికి చెందిన కొలనుపాక హరిప్రసాద్ ను ఎన్నుకోవడం జరిగిందని హెచ్ 1 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సాయి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర కాంటింజెంట్ వర్కర్ ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కోలనుపాక హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.రెండవ సారి కూడా రాష్ట్ర అధ్యక్షుడిగా అవ కాశం కల్పించిన హెచ్ 1యూనియన్ రాష్ట్రఅధ్యక్షుడు సాయి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, రాష్ట్ర ప్రధా న కార్యదర్శి సుదర్శన్ కు,తెలంగాణలోని వివిధ పి హెచ్ సి, యుపిహెచ్ సి లలో పనిచేస్తున్న కంటింజెంట్ వర్కర్స్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ప్రజాపక్షం రిపోర్టర్ కు రాష్ట్ర ఉత్తమ అవార్డు

**చిట్యాల అక్టోబర్ 23 (జనంసాక్షి)**సమాజానికి ఉపయోగపడే విధంగా వార్తా కథనాలను విలేకరులందరూ రాయాలని ప్రజాపక్షం ఆరవ వార్షికోత్సవ సభలో పలువురు వక్తలు అన్నారు. హైదరాబాద్ లోని బండ్లగూడలో గల నవచేతన విజ్ఞాన సమితి కార్యాలయంలో మంగళవారం జరిగిన ప్రజాపక్షం వార్షికోత్సవ సభకు నవచేతన విజ్ఞాన సమితి చైర్మన్,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా ప్రముఖ పాత్రికేయులు కె. రామచంద్రమూర్తి,తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ కథనాలు రాసినందుకు గాను జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం ప్రజాపక్షం రిపోర్టర్ కాట్రేవుల ఐలయ్య యాదవ్ కు రాష్ట్ర ఉత్తమ ద్వితీయ బహుమతిని వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం ఎడిటర్ సుబ్బారావు,సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, నవ చేతన విజ్ఞాన సమితి కార్యదర్శి బిఎస్ ఆర్ మోహన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ బొమ్మ గాని కిరణ్ కుమార్, యాడ్స్ జనరల్ మేనేజర్ మదన్, ఉమ్మడి జిల్లా బ్యూరో తోట సుధాకర్, భూపాలపల్లి జిల్లా స్టాపర్ చెరుకు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను

### పరామర్శించిన బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి,అక్టోబర్ 23(జనంసాక్షి):** రాయపర్తి మండల కేంద్రంలో ఇటీవల పలు కారణాలతో మరణించిన అల్లాడి సతీష్ తండ్రి అల్లాడి చంద్రమౌళి,మైస రమేష్ భార్య మైస జయలక్ష్మిల దశదిన కర్మ కార్యక్రమాల్లో రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి,నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు పోగులకొండ వేణు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

- పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 23 (జనం సాక్షి):** ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలనీ, జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో (డిఐపిసి) జిల్లా స్థాయి ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ – ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (12) మందికి రూపాయలు-41, 26,216/- లక్షలు, షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 03, మందికి రూపాయలు -8,47,615/- లక్షలు, మొత్తం 49,లక్షల 73 వేల 831/- రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (15) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడీ ఋణాల ప్రతిపాదనలు పంపామన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పిఎం విశ్వకర్మ, టీ ప్రైడ్, తదితర సౌకర్యాల ద్వారా జిల్లాలోని యువతీ,యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్, పౌల్ట్రీ ఫామ్, రైస్ మిల్లు, జేసిబి, లారీలు, చిల్లి వ్యాపారం తదితర వాణిజ్య వ్యాపారాలు ఉన్నాయని, ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. యువతి,యువకులు, ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబధిత అధికారులకు సూచించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గ్రామాల్లో ప్రజలకు తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ పథకాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఏ.సత్యనారాయణ, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, టీపిఓ సాయిరాం,ఎస్టీ, ఎస్సి,సంక్షేమశాఖల అధికారులు, ఆర్టీవో సాయి చరణ్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సహకార గ్రామీణ పరపతి మార్కెట్ సొసైటీ లో పత్తి కొనుగోలు ప్రారంభం



**భీమదేవరపల్లి, అక్టోబర్ 23 (జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలంలోని బుధవారం ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ కాటన్ జిన్నింగ్ మిల్లు ఆవరణలో పత్తి కొనుగోలును,సొసైటీ బ్యాంకు జనరల్ మేనేజర్ యం. రాం రెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పత్తి తేమ శాతము 8% నుండి 12% వరకు, వరంగల్ మార్కెట్ ధరకు లోబడి, నగదు క్రింద సభ్యులకు అప్పుల క్రింద ఖరీదు చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమములో సంఘ ఉపాధ్యక్షుడు కడారి ఆదాం, సంఘ కార్యవర్గ సభ్యులు మంద శ్రీనివాస్,అంబాల రాములు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 23 , ( జనం సాక్షి ) :** మండల కేంద్రంలో ఇటీవల 3 వ వార్డ్ లో మరణించిన టువంటి పాలకొండ వెంకటేశ్వర్లు కుటుంబాన్ని బుధ వారం మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారయణ పరామర్శించారు. కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఇల్లందుల రాజనారయణతో పాటు గట్టు విన య్, గట్టు చిరంజీవి, ఇల్లందుల రాజు, కోలిపాక వేణు, సతీష్, పొన్న రవీందర్, ఇల్లందుల శ్రీధర్,రాజు, కేశోజు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు

**పరకాల అక్టోబర్ 23 (జనం సాక్షి):** పరకాల నియోజకవర్గం పరకాల పట్టణంలో జరుగుతున్న భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు2024 కార్యక్రమం లో భాగంగా బుధవారం రోజు పరకాల పరకాల పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు జిల్లా ఇన్చార్జ్ భరత్ గౌడ్ తో కలిసి పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎం.ఎల్.ఎ బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా పదాధికారులు, ప్రజా ప్రతినిధులు వివిధ మోర్చా నాయకులు,బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు పాల్గొన్నారు.




## స్కాలర్ షిప్ లు ప్రభుత్వం భిక్ష కాదు - విద్యార్థుల హక్కు...

- ములుగు జిల్లా కన్వీనర్ మేడు దుల మమన్
- ఎబివిపి ఆధ్వర్యంలో నేషనల్ హైవే పై రాస్తారోకో



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 23(జనంసాక్షి) :** పెండింగ్ లో ఉన్న ? 7500 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఎబివిపి ములుగు జిల్లా ఆద్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మమన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని . స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్న విద్యారంగానికి బడ్జెట్ కనీస నిధులు కేటాహించకుండా గతం కంటే తక్కువ (6.5%) కేటాయించడం అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగంపై ఎంత చిత్తశుద్ధి ఉందో అవగతం అవుతుంది. పేద, మధ్య తరగతి విద్యార్థుల ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ 7800 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం ఏమీపట్టనట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా పరిగణిస్తున్నాయి. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా, ఫీజు రీయింబర్స్ చేయకుండా పేద విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తున్నది. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 7500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ములుగు నగర కార్యదర్శి అఖిల్, శ్రీనాథ్, సాయిరాం, మహేష్, రోహిత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహనకు కళా ప్రదర్శన




**పరకాల అక్టోబర్ 23 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశానుసారం హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు డ్లాపో్క స్వప్న మాధురి డిపిఎం ఆధ్వర్యంలో బుధవారం రోజున పరకాల పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన కు కళా ప్రదర్శన నిర్వహించారు. కళారంజని సందీప్ కళాబృందం ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన నిర్వహించారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని ఇది అసురక్షితమైన లైంగిక సంబందాలు, కలుషితమైన సూదులు, కలుషితమైన రక్తమార్పిడి, తల్లికి హెచ్ఐవి వ్యాధి ఉండి ఆమెకుపుట్ట పోయే బిడ్డకు వచ్చే అవకాశం ఉంటుందని పాటలు ,పల్లె సుద్దుల ద్వారా కళాకారులు వివరించారు. ముఖ్యంగా యువతీ యువకులు హెచ్ఐవి వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మారి స్వచ్ఛంద సంస్థ మేనేజర్ సదానందం, ఐసీటీసీ కౌన్సిలర్, ఆర్టీసీ డిపో సూపర్వైజర్ మరియు సిబ్బంది, కళాకారులు పోలేపాక సందీప్, పి అర్జున్, ఏ చిరంజీవి, టి కృష్ణంరాజు, రజిని పాల్గొన్నారు.

## నూతన ట్రాక్టర్ ప్రారంభించిన పుట్ట మధుకర్



**కాటారం అక్టోబర్ 23 (జనంసాక్షి) :** కాటారం మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి ట్రాక్టర్ కొనుగోలు చేశాడు నూతన ట్రాక్టర్ను మంథని బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధుకర్ ట్రాక్టర్ ను తన చేతుల మీద ఓన్ గా డ్రైవ్ చేసి ప్రారంభించారు చిరంజీవి కోరిక మేరకు కొనుగోలు చేసిన ట్రాక్టర్ ను మీరు వచ్చి ఓపెన్ చేయాలని కోరిక మేరకు ఆయన వచ్చినట్లు తెలిసింది చిరంజీవి కాటారం మండల పరిధిలో ఎమ్మార్పీఎస్ ను బలోపేతం చేస్తూ నిత్యం ప్రజలతో మమేకమై కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ మాదిగ వర్గానికి అహర్నిశలు కృషి చేస్తూ వర్గీకరణ కొరకు పోరాడుతున్నారు

## నలుగురిపై కేసు నమోదు

**కాటారం అక్టోబర్ 23 ( జనం సాక్షి) :** కాటారం గ్రామానికి చెందిన కిరణ్, సంతోష్, దుర్గారావు, రాజవర్ధాన్ అను నలుగురు వ్యక్తులు కాటారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గవర్నమెంట్ హాస్పిటల్) కు వెళ్లి అక్కడ విదులలో ఉన్న హాస్పిటల్ సిబ్బందిని దగ్గు మందు కావాలని అడుగగా హాస్పిటల్ సిబ్బంది దగ్గు మందు ఇచ్చిన కూడా అక్కడి నుండి వెళ్ళకుండా ఆ నలుగురు వ్యక్తులు తగిన మత్తులో హాస్పిటల్ సిబ్బంది తో పాటుగా డ్యూటీ డాక్టర్ అయిన మౌనిక గారిని కూడా అసభ్యంగా బూతు మాటలు తిట్టినారు, ఇట్టి సంఘటన పై 21.10.24 రోజున డాక్టర్ మౌనిక గారి ఫిర్యాదు మేరకు అదే రోజు కాటారం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు. విచారణ చేపట్టారు.

## ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలి

**పరకాల రూరల్ అక్టోబర్ 23 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమ కళాకారుల సంఘం కన్వీనర్ కీర్తి సమ్మక్క డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన మలి దశ ఉద్యమంలో కళాకారుల పాట ధూమ్ ధామ్ ఉద్యమాలతో ప్రజలను ఉర్రూతలూగించాయని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక కళాకారులకు మొండి చేయి చూపించిందని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 500 మంది కళాకారులకు మాత్రమే ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కళాసారధిలో కళాకారులు సుమారు 75 శాతం మందికి ఉద్యమంతో సంబంధం లేదని తెలిపారు. ఉద్యమ కళాకారులు ఉద్యోగాల కోసం కోర్టుకు సైతం వెళ్లిన సందర్భాలు ఉన్నాయన్నారు.